# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 276 | హైదరాబాద్ | శనివారం 22 - 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-


## చంద్రబాబుతో పంచాయితీ

# కేసీఆర్ వల్లే..



- పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేయనందునే..
- ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులు కనిపించడం లేదా?
- స్థానిక ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళ్లున్న గ్రామాల్లో మేం పోటీ చేస్తాం
- మీరు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించిన గ్రామాల్లోనే పోటీ చేస్తారా?
- నారాయణపేట జిల్లాలో ప్రజాపాలన ప్రగతి సభలో సీఎం రేవంత్
- అప్పక్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం భూమి పూజ
- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం
- తొలుత జిల్లాకో పెట్రోల్ బంకు.. తర్వాత నియోజకవర్గానికొకటి..
- మహిళా సంఘాలకు ఏడాదికి రెండు చీరలు: రేవంత్‌రెడ్డి
- మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన నిర్వాకం వల్లే ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణకు పంచాయితీ వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తిచేసి ఉంటే ప్రస్తుతం చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదన్నారు. నీళ్ల రాయలసీమకు తరలించుకుపోతుంటే... నిధులు కేసీఆర్ తీసుకుపోయి పాలమూరుకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో జూరాల నుంచి రూ.16 వేల కోట్లతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును మంజూరు చేసి రూ.35 వేల కోట్లకు టెండర్లు పిలిస్తే.. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో శ్రీశైలం నుంచి తీసుకున్నారని, ఇప్పుడు అదే పాలమూరుకు శాపంగా మారిందని తెలిపారు. రూ.35 వేల కోట్ల ప్రాజెక్టును రూ.55 వేల కోట్లకు పెంచారని అన్నారు. పాలమూరుకు కేసీఆర్‌ను ఎంపీ చేయడం, గత ఎన్నికల్లో పాలమూరులో 13 సీట్లు గెలిపించడమే తాము చేసిన పాపమా? అని ప్రశ్నించారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, మెడికల్, పారా మెడికల్, నర్సింగ్ కాలేజీలకు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి సభలో సీఎం మాట్లాడుతూ.. పదేళ్లు అధికారంలో ఉండి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై, పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు లేని దిక్కుమాలిన పార్టీని నడుపుతున్న కేసీఆర్ కళ్లకు పసిరికలు వచ్చాయని విమర్శించారు.





## జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం

- భారత్ తీవ్ర అభ్యంతరం
- ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు
- ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన
- జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం
- భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోంది

## భారత ఎన్నికల్లో బైడెన్ జోక్యం



- అక్కడ ఎవరినో గెలిపించేందుకు యత్నించారు
- భారత్‌లో ఓటింగ్‌కు మన నిధులెందుకు?
- దీని గురించి మనం భారత ప్రభుత్వానికి తెలియజేయాలి: ట్రంప్
- విదేశీ శక్తుల ఆయుధంగా రాహుల్: బీజేపీ
- భారత్‌కు 'యూఎస్ఎయిడ్'పై శ్వేతపత్రానికి కాంగ్రెస్ డిమాండ్



## హైడ్రా హైరానా

- సహకరించని రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు
- చెరువుల వివరాలు అందించడంలో నిర్లక్ష్యం
- పెండింగ్‌లో 549 చెరువుల వివరాలు
- సిఎం దృష్టికి తీసుకెళ్లాలని కమిషనర్ రంగనాథ్ యోచన

చెరువుల పరిరక్షణపై ఫోకస్ పెట్టిన హైడ్రాకు జిల్లాల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల నుంచి ఆశించిన సహకారం లభించడంలేదు. దీంతో పదేపదే జిల్లా రెవెన్యూ అధికారులను సంప్రదించాల్సిన పరిస్థితి ఏర్పడిందని హైడ్రా అధికారులు అసహనానికి లోనవుతున్నారు. ప్రస్తుతం హైడ్రా కమిషనర్‌గా ఉన్న రంగనాథ్‌కు అదనంగా లేక్ ప్రొటెక్షన్ ఛైర్మన్ బాధ్యతలను కూడాప్రభుత్వం అప్పగించింది.

# వేడెక్కుతున్న ప్రచారం



- ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు మరో ఐదు రోజుల గడువు
- కాంగ్రెస్, బీజేపీ తమ అభ్యర్థి గెలుపు కోసం ప్రయత్నాలు ముమ్మరం
- బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ రంగంలోకి
- కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డిని గెలిపించే బాధ్యత రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్
- నియోజకవర్గంలో వేడెక్కిన రాజకీయవాతావరణం

పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు మరో ఐదు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉండగా కాంగ్రెస్, బీజేపీ తమ అభ్యర్థి గెలుపు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ రంగంలోకి దిగగా, కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డిని గెలిపించే బాధ్యత రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తమపై వేసుకొని నియోజకవర్గంలో రాజకీయవాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. ఈ రెండు స్థానాల పరిధి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్నా నియోజకవర్గంలోని 45శాతం ఓట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఉండడంతో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మంత్రులు ఈ జిల్లాపైనే దృష్టిసారించి వివిధ వర్గాల ఓటర్లను కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను ఆపేయండి



- గ్రూప్-2 కేసులో సింగిల్ జడ్జి ఉత్తర్వులపై
- ధర్మాసనం ముందు అప్పీలు
- రోస్టర్‌లో మార్పుల తర్వాతే పరీక్ష పెట్టాలి
- హైదరాబాద్‌లో గ్రూపు-2 అభ్యర్థుల ఆందోళన

గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను నిలుపుదల చేసేందుకు నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టు ధర్మాసనం వద్ద అప్పీలు దాఖలైంది. విశాఖకు చెందిన ఎం.పార్థసారథి ఈ అప్పీల్ వేశారు. గ్రూప్-2 పోస్టుల భర్తీకోసం 2023 డిసెంబరు 7న ఏపీపీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్ సుప్రీంకోర్టు తీర్పు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 77కి విరుద్ధంగా ఉందనే విషయాన్ని సింగిల్ జడ్జి విస్మరించారని అప్పీల్‌లో పేర్కొన్నారు.

## జర్నలిస్టులకు భూ కేటాయింపులు రద్దు బాధాకరం

- భూ కేటాయింపులు రద్దు చేస్తూ సుప్రీం తీర్పు బాధాకరం
- జర్నలిస్టులకు బిఆర్ఎస్, కాంగ్రెస్ అన్యాయం చేశాయి
- బిజెపి అధికారంలోకి వస్తే అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడి



ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శనివారం 22 - 02 - 2025

# చంద్రబాబుతో పంచాయితీ

# కేసీఆర్ వల్లే..

అందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 12 నెలల్లోనే చేసిన అభివృద్ధి పనులు కనిపించడం లేదన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రూ.21 వేల కోట్ల రుణమాఫీ.. ఇవన్నీ కనిపించడం లేదన్నారు.

**ఆ గ్రామాల్లో పోటీ చేసే దమ్ముందా?**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో.. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లోనే కాంగ్రెస్ అభ్యర్థులను పోటీలో ఉంచుతుందని, దమ్ముంటే బీఆర్ఎస్ కూడా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్న గ్రామాల్లోనే అభ్యర్థులను పోటీలో నిలపాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని తెలిపారు. కానీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి డబుల్ బెడ్‌రూంల పేరుతో ఆశ చూపి మోసం చేసిందని, ఇందుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 3500 ఇళ్ల చొప్పున మంజూరు చేసుకున్నామని, ఏటా ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు అందజేస్తామని చెప్పారు. అవసరమైతే నియోజకవర్గానికి 5వేల ఇళ్లు కేటాయిస్తామన్నారు. అభివృద్ధిపై చెబుతామంటే అసెంబ్లీకి రాని కేసీఆర్.. గట్టిగా కొడతానంటున్నారని, కానీ.. కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోవని సీఎం రేవంత్ హెచ్చరించారు. 'గట్టిగా కొట్టాలంటే ఫుల్ లేదా హాఫ్ కొట్టాలి' అని వ్యాఖ్యానించారు. ఫామ్‌హౌసలలో డ్రగ్స్ పార్టీలు నడుపుతున్న కేటీఆర్‌ను, ఢిల్లీలో లిక్కర్ దందా చేసి తెలంగాణ పరువు తీసిన కవితను, కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డ హరీశ్‌రావును గట్టిగా కొట్టాలని, అప్పుడైనా వారికి బుద్ధి వస్తుందని అన్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణానది ప్రవహిస్తున్నా ఇక్కడి ప్రజలకు కష్టాలు, వలసలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు ఆశీర్వదిస్తే పదేళ్లు సీఎంగా ఉండి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని విమర్శించారు. 70 ఏళ్ల తర్వాత ఈ ప్రాంత వ్యక్తిగా తనకు సీఎం పదవి వస్తే.. చేసే ప్రతి పనికీ కేసీఆర్ అడ్డుపడుతూ పాలమూరుపై పగబట్టారని ఆరోపించారు. పరిశ్రమలు రాకుండా, ప్రాజెక్టులు కట్టకుండా అడ్డుపుల్లలు వేస్తున్నారన్నారు.

**అప్పుడు తండ్రికి, తర్వాత కొడుక్కి సహకారం..**

ఆనాడు వైఎస్ఆర్ ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడును 4వేల క్యూసెక్కుల నుంచి 40 వేల క్యూసెక్కులకు పెంచుతుంటే హరీశ్‌రావు మంత్రిగా ఉండి రాజశేఖర్‌రెడ్డికి ఊడిగం చేశారని, కృష్ణా జలాలను రాయలసీమకు తరలించడానికి కేసీఆర్ అనుమతించారని ఆరోపించారు. తర్వాత ఆయన కొడుకు జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అధికారిక ప్రగతి భవన్‌కు పిలిచి రాయలసీమ లిఫ్టునకు పథకం రచించింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడుకు హారతి పట్టించి, ముచ్చుమర్రి నిర్మిస్తే ఒక్కరోజు అడ్డుకోకుండా వీరతిలకం దిద్ది పంచభక్షాలు పెట్టింది కేసీఆర్ అని ధ్వజమెత్తారు. తొందర్లోనే రాయలసీమ లిఫ్టు పూర్తయితే రోజుకు 10 టీఎంసీల చొప్పున నెలరోజుల్లోనే 300 టీఎంసీలు తరలించుకుపోయేందుకు పునాదులు వేసింది కేసీఆరేనన్నారు. దీనివల్ల పాలమూరు ఎడారిగా మారిందని, ఇక్కడి ప్రాజెక్టులను పడావు పెట్టి అన్యాయం చేశారని మండిపడ్డారు. లగచర్లలో పరిశ్రమలు పెడతామంటే కలెక్టర్‌ను చంపే ప్రయత్నం చేశారని తెలిపారు. పదేళ్లు తనపై కక్షతో నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టకుండా.. ఇప్పుడు తాము పనులు చేపడితే సర్వేను అడ్డుకుంటున్నారని, సొంత పేపర్‌లో, టీవీలో రాసుకుంటున్నారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షల కోట్లు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో పెట్టి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు ఇచ్చి కమీషన్లు మింగారని ఆరోపించారు. లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే కుప్పకూలిన దిక్కుమాలిన నిర్మాణం అదేనని అన్నారు.

**పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధం..**

కేసీఆర్ పదేళ్ల పాలనపై, నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనపై, ప్రజా ప్రభుత్వ 14 నెలల పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ సవాల్ విసిరారు. నల్లధనం తెస్తానని, ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, కానీ.. ఆయన దోస్తులు బ్యాంకులను రూ.16 లక్షల కోట్లకు కొల్లగొట్టి విదేశాలకు వెళ్లారని అన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రకటన ప్రకారం తెలంగాణలోనే కోటి ఉద్యోగాలు రావాలని, మరి ఎక్కడ వచ్చాయని ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెస్తే 16 నెలలు రైతులు ఢిల్లీని దిగ్బంధించడంతో జాతికి క్షమాపణ చెప్పుకోవాల్సి వచ్చిందన్నారు. వందేళ్ల నుంచి కులగణన జరగలేదని, తాను సీఎం అయ్యాక కులగణన చేసి ఎవరి వాటా ఎంతో తేల్చామని, 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ పీటముడిని పరిష్కరించామని చెప్పారు. కాగా, మెడికల్ కళాశాలకు దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతికుమారికి సూచించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలవుతోందని, చెప్పిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ నాలుగేళ్లే కాదు.. వచ్చే ఐదేళ్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. కులాల సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడానికి కులగణన చేశామన్నారు.

**ఎల్లమ్మను దర్శించుకున్న సీఎం**

కొడంగల్: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని పోలెపల్లిలో ఎల్లమ్మ తల్లిని సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లి జాతర జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి శుక్రవారం నారాయణపేట పర్యటనకు వెళ్తూ అమ్మవారిని దర్శించుకొని, పట్టువస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, మల్టీ జోన్–2 ఐజీపీ సత్యనారాయణ, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ సత్యనారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తదితరులు సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి, సీతక్క, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, శ్రీహరి, వీర్లపల్లి శంకర్, వంశీకృష్ణ, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

**నేడు బీసీ నేతలతో సీఎం రేవంత్ భేటీ**

స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పన కోసం బిల్లులను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం పార్టీ బీసీ నేతలతో సీఎం రేవంత్ భేటీ కానున్నారు. ఉదయం 11గంటలకు ప్రజాభవన్‌లో జరిగే సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తో పాటు బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నేతలు పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్‌ను 42శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం లభించాక 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చే కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం. కాగా, ఆదివారం జరగాల్సిన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడింది.

**మహిళలతోనే ఆరోగ్య సమాజం**

మహిళలతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పనిచేస్తోందని చెప్పారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ప్రారంభించిన అనంతరం మహిళలతో ముఖాముఖిలో సీఎం మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను పెట్టుకున్నామన్నారు. త్వరలో మొదటి దశలో జిల్లాకో పెట్రోల్ బంకు, తర్వాత నియోజకవర్గానికి ఒకటి నిర్మించాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక పావలా వడ్డీ, జీరో వడ్డీ రుణాలు, వ్యాపార నైపుణ్యాలు పెంపొందిస్తున్నామని చెప్పారు. గతంలో పెద్ద సంస్థలు బస్సులు కొని ఆర్టీసీకి కిరాయికి ఇచ్చేవని, ఇప్పుడు మహిళా సంఘాలు 600 బస్సులను ఆర్టీసీలో నడిపిస్తున్నాయని వెల్లడించారు. మహిళా సంఘాలకు ఏడాదికి రెండు నాణ్యమైన చీరలు రూ.వెయ్యి కోట్లతో అందిస్తామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు నిధులు ఇస్తానని, నిర్వహణ చూసుకోవాలని సూచించారు.

# హైడ్రా హైరానా

దీం తో ఓఆర్ఆర్ లోపలివైపున ఉన్న చెరువుల ను కాపాడటం, భవిష్యత్ తరాలకు అందించడంపై హైడ్రా కమిషనర్ ప్రత్యేక ఫోకస్ పె ట్టారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న చెరువులకు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లను ఖరారు చేసి చెరువులకు ఓ రూపం తీసుకొచ్చేందు కు హైడ్రా ప్లాన్ చేసింది .ఇందులోభాగంగా ఎన్ఆర్ఎస్‌సి, సర్వేఆఫ్ ఇండియా, రెవె న్యూ, ఇరిగేషన్ అధికారుల సమాచారంతో చెరువుల హద్దులను నిర్ణయించి, వాటి విస్తీ ర్ణం, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లను ఫిక్స్ చే యాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్లాన్ చేశారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న 549 చెరువుల వివరాలు ఇవ్వాలని

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను హైడ్రా కమిషనర్, లేక్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్ రంగనాథ్ కోరినా.. వారి నుంచి స్పందన ఆశించిన మేర రావడంలేదని అధికారులు విమర్శిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో 185, గ్రేటర్ వెలుపల 364 చెరువులు ఏమేర విస్తీర్ణంతో ఉన్నాయి. వాటి నక్ష, వాటి భౌగోళిక స్వరూపం, వాటికి ఉన్న లింక్ కాలువలు, సర్వే నెంబర్లు వంటి వివరాలను హైడ్రాకు ఇవ్వడంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సహకరిం చడంలేదని హైడ్రా కొంత గుర్రుగా ఉన్నట్టు తెలిసింది. నెలలు గడిచినా కూడా వివరాలు ఇవ్వడంలేదని, పలుమార్లు అడిగినా కూడా వారి నుంచి స్పందన కనిపించకపోవడంతో వారి విషయాన్ని హైడ్రా చైర్మన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాలని రంగనాథ్ యోచిస్తున్నట్టు సమాచారం.

**గతంలోనూ ఇదే తంతు**

హెచ్ఎండిఏ పరిధిలోని చెరువుల పరిరక్షణకు ఏర్పాటైన లేక్ ప్రొటెక్షన్ కమిటీకి చైర్మన్‌గా హెచ్ఎండిఏ కమిషనర్ వ్యవహరించారు. హెచ్ఎండిఏ పరిధిలోకి ఏడు జిల్లాల కలెక్టర్లు వస్తారు. అథారిటీ పరిధిలో మొత్తం 2857 చెరువులు ఔటర్ లోపల 455, ఔటర్ వెలుపల 2402 ఉన్నట్టు ప్రాథమికంగా నిర్ణయించి.. వాటి వివరాలను ఇవ్వాలని చైర్మన్ కోరినా జిల్లాల కలెక్టర్లు అందుకు సహకారాన్ని అందించలేదనే విమర్శలున్నాయి. దీంతో అసహనానికి లోనైన లేక్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్.. పలు మార్లు కమిటీ సమావేశాలను నిర్వహించారు. వారికి పదేపదే గుర్తుచేసినా.. వివరాలు అందించలేదు. ఫలితంగా ప్రాథమిక నోటిఫికేషన్, ఫైనల్ నోటిఫికేషన్‌ల ప్రక్రియ పూర్తికావడం లేదనేది ప్రచారంలో ఉన్నది.

రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చెరువుల వివరాలు ఇస్తే.. వారిపై ఎలాంటి కేసులు నమోదవుతాయోననే ఆందోళన వారిలో ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. నగర శివారు జంట జలాశయాల పరిధిలోని జీఓ 111 వర్తించదని కొన్ని ఆస్తులకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తప్పుడు నివేదిక ఇచ్చినట్టు పురపాలక శాఖకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల తెలియజేస్తూ.. వారిపై విభాగపరమైన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇది గుర్తించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఔటర్ లోపలి వైపున్న చెరువుల వివరాలను హైడ్రాకు ఇవ్వడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరి చైర్మన్ రంగనాథ్ ఏవిధంగా స్పందిస్తారనేది వేచి చూడాలి.

# జర్నలిస్టులకు భూ కేటాయింపులు రద్దు బాధాకరం

జర్నలిస్ట్‌ల హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం తనకున్న విచక్షణాధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. అట్లాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలని ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం ఉందని తెలిపారు.

అలాకాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అయితే జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని జెఎన్‌జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్ల స్థలాలను కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు తీర్పుపై మంగళవారం స్పందించిన బండి సంజయ్ హైదరాబాద్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు.

జేఎన్‌జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని, అయితే అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందేనని అన్నారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 17 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్జే హౌజింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆ ప్రకటనలో వాపోయారు.

కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరమని, ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని, ప్రశ్నించే జర్నలిస్టులను వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని తెలిపారు. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయని రెండు పార్టీలపై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతో మంది జర్నలిస్టులు అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమయ్యాయని ఆరోపించారు.

# వేడెక్కుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ కరీంనగర్‌లోనే మకాం వేసి మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలో సమావేశాలు నిర్వహించారు. పార్టీ నేతలను ఇప్పటికే రచించి పెట్టిన కార్యాచరణను అమలు చేసేందుకు క్షేత్రస్థాయికి పంపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ ఆశించి అది రాకపోవడంతో ప్రచారానికి దూరంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డిని సంజయ్‌కుమార్ కార్యక్షేత్రంలోకి దిగేలా చేశారు. మరో ఆశావహుడు రఘునాథ్‌రావును కూడా కేంద్రమంత్రి అంజిరెడ్డికి మద్దతుగా పనిచేసేలా చూసి అభ్యర్థి విజయానికి ఆటంకాలను తొలగిస్తూ వస్తున్నారు. రాష్ట్రమంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఇప్పటికే జిల్లాలో రెండు, మూడుసార్లు పర్యటించి ఎమ్మెల్యేలను, ఇతర ముఖ్యనేతలందరినీ ఎమ్మెల్సీ ఎన్నికలకు సమాయత్తం చేసి బాధ్యతలను అప్పగించారు. వీరివురు జిల్లాలోని వివిధ వర్గాల ప్రముఖులను కలుస్తూ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు కూడగడుతున్నారు. ఇప్పటికే పలువృత్తి సంఘాల నేతలతో చర్చించిన రాష్ట్రమంత్రులు ఐఎంఏ న్యాయవాదులు, ముస్లిం మైనార్టీ పెద్దల సమావేశాలను నిర్వహించారు. రెండు పార్టీలు కూడా పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాలను తీసుకొని 25 లేక 50 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జ్, ఇద్దరు సహాయకులను నియమించి వారిని కలిసి మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ప్రారంభించాయి. ఓటర్లందరి ఫోన్‌నెంబర్లను కూడా సేకరించిన పార్టీలు మెస్సెజీలు, వాట్సాప్ సందేశాల ద్వారా, వీడియోల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాయి. వారందరికీ ఆన్‌లైన్‌లో డబ్బు పంపించే ఏర్పాట్లు కూడా చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. గ్రామకమిటీల ద్వారా ఓటర్లకు నేరుగా డబ్బు పంపించే ఏర్పాట్లు కూడా చేస్తున్నారని కూడా చర్చించుకుంటున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తమ అభ్యర్థులను గెలిపించుకోవడం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండగా ఒకరిద్దరు అభ్యర్థుల నుంచి గట్టి పోటీ ఎదుర్కోవలసిన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**నేడు పట్టభద్రుల సింహగర్జన :**

అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రసన్న హరికృష్ణ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేయడం కోసం ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం చివరి వరకు ప్రయత్నించారు. ఏఐసీసీ స్థాయిలో కూడా ఆయన పేరు పరిశీలనకు వచ్చినా చివరికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి వైపే అధిష్టానవర్గం మొగ్గుచూపించింది. ఆయనను అభ్యర్థిగా ఖరారు చేయడంతో ప్రసన్న హరికృష్ణ ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసినా చివరికి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. హరికృష్ణకు మద్దతుగా పలు ప్రజాసంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ సంఘాలు, పట్టభద్రుల సింహగర్జన పేరిట కరీంనగర్‌లో శనివారం భారీ సమావేశం ఏర్పాటు చేశారు. 53 సంఘాల ప్రతినిధులు హాజరవుతారని, ఉమ్మడి జిల్లా పరిధిలోని పట్టభద్రులు దీనికి హాజరవుతారని ప్రచారం జరుగుతున్నది. ప్రొఫెసర్‌గానే కాకుండా వివిధ పోటీ పరీక్షల పుస్తకాల రచయితగా, పబ్లిషర్‌గా ప్రసన్న హరికృష్ణ పట్టభద్రుల్లో చిరపరిచితులుగా ఉన్నారు. ఇది ఆయనకు కలిసి వచ్చే అంశంగా మారింది. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు ఇరువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ప్రసన్నహరికృష్ణ బీసీ నినాదాన్ని తెరపైకి తెచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు ఆయన ప్రధాన పోటీదారుగా మారారు. చివరి వరకు బీఆర్ఎస్ టికెట్ ఆశించి పార్టీ పోటీ చేయకూడదని నిర్ణయించడంతో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు కూడా ప్రచారంలో దూకుడుగానే వ్యవహరిస్తున్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా 15 మంది పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో బరిలో నిలిచిన పీఆర్‌టీయూ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, టిపిటిఎఫ్ అభ్యర్థిగా పోటీలో నిలిచిన వై.అశోక్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి ఎస్టీయు, జాక్టో మద్దతుతో టీచర్లను కలిసి ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

# గ్రూప్–2 మెయిన్స్ పరీక్షను ఆపేయండి

సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించి, 23న జరగనున్న గ్రూపు–2 మెయిన్స్ పరీక్షను నిలుపుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

కాగా, రోస్టర్ విధానంలో మార్పులు చేసేవరకు గ్రూప్–2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించవద్దని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని పలు కోచింగ్ సెంటర్ల వద్ద రోడ్డుపై బైఠాయించారు. జీవో 77 ప్రకారం రోస్టర్‌ను సరిచేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. కాగా, గ్రూప్–2 మెయిన్స్ పరీక్ష వాయిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పరీక్షల తర్వాత అభ్యర్థుల నుంచి ప్రాధాన్యతలు**

గ్రూప్–2 మెయిన్స్ పరీక్ష అనంతరం అభ్యర్థుల నుంచి మరోసారి పోస్టుల ప్రాధాన్యతలు తీసుకుంటారని ఏపీపీఎస్సీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా రూపొందించే ముందు ఈ ప్రక్రియ చేపడతామని పేర్కొంది. పోస్టులు, జోన్‌లపై అభ్యర్థులు ప్రాధాన్యతలు ఇవ్వాల్సి ఉంటుంది.

**అభ్యర్థులతో చర్చించండి: షర్మిల**

రోస్టర్ విధానంలో తప్పులపై ఆందోళన చేస్తున్న గ్రూప్–2 మెయిన్ అభ్యర్థులతో ప్రభుత్వం చర్చించి సమస్యను పరిష్కరించాలని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. రోస్టర్‌లో తప్పులను సవరించాలని శుక్రవారం 'ఎక్స్' వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. రోస్టర్‌లో తప్పులు దొర్లాయని న్యాయస్థానంలో అడ్వకేట్ జనరల్ అంగీకరించారని గుర్తుచేశారు.

**చర్యలు తీసుకుంటాం: మంత్రి లోకేశ్**

గ్రూప్–2 అభ్యర్థులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. 'పరీక్షలు వాయిదా వేయాలని గ్రూప్–2 అభ్యర్థుల నుంచి అనేక వినతులు వచ్చాయి. వారి ఆవేదనను అర్థం చేసుకోగలను. మా న్యాయ బృందాలతో చర్చించి, సమస్య పరిష్కారానికి ఉన్న అన్ని మార్గాల ద్వారా చర్యలు చేపడతాం' అని మంత్రి పేర్కొన్నారు.

# భారత ఎన్నికల్లో బైడెన్ జోక్యం

భారతదేశ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు యూఎస్ఎయిడ్ నిధులు రూ.181 కోట్లు (21 మిలియన్ డాలర్లు) వెచ్చించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో మరెవరినో గెలిపించేందుకు నాటి బైడెన్ ప్రభుత్వం ప్రయత్నించినట్టుందని ఆరోపించారు. ఇది భారతదేశ ఎన్నికల్లో జోక్యం చేసుకోవడమేనని తేల్చిచెప్పారు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వానికి తెలియజేయాల్సి ఉందన్నారు. గురువారం మియామీలో ఎఫ్ఐఐ ప్రయారిటీ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలోనూ అనేకసార్లు ఈ అంశాన్ని ట్రంప్ లేవనెత్తారు. బుధవారం కూడా భారత్‌లో ఓటింగ్ శాతం పెంచడానికి అమెరికా నిధులు ఎందుకివ్వాలని ట్రంప్ ప్రశ్నించారు. యూఎస్ఎయిడ్ ద్వారా వివిధ దేశాలకు అమెరికా నుంచి అందుతున్న సాయానికి సంబంధించిన జాబితాను ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్(డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ) ఇటీవల విడుదల చేసింది. భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల కమిషన్‌కు రూ.181 కోట్లు ఇవ్వడం కూడా ఆ జాబితాలో ఉంది.

దీనిపై ఎఫ్ఐఐ సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ తాను అధ్యక్షుడవ్వక ముందు అమెరికా నిధులు ఎలా దుర్వినియోగమయ్యాయనేందుకు ఇదొక ఉదాహరణ అన్నారు. 'భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు మనమెందుకు రూ.181 కోట్లు వెచ్చించాలి? అక్కడ మరెవరినో గెలిపించేందుకు వారు(బైడెన్ యంత్రాంగం) ప్రయత్నించి ఉంటారని నాకు అనిపిస్తోంది. మనం ఈ విషయాన్ని భారత ప్రభుత్వానికి తెలియజేయాలి. మన దేశంలో రష్యా కేవలం 173 రూపాయలు (2 డాలర్లు) వెచ్చించిందంటేనే అదొక పెద్ద డీల్ అవుతుంది. భారత ఎన్నికల్లో మనం రూ.181 కోట్లు వెచ్చించడం అదొక సంచలనమే. బంగ్లాదేశ్‌లో రాజకీయాలను బలోపేతం చేయడానికి రూ.251 కోట్లు (29 మిలియన్ డాలర్లు) వెచ్చించారు. ఆసియా దేశాలు ఆర్థికంగా బలంగా ఉన్నాయి. వాటికి మన నిధులు ఇవ్వనవసరం లేదు' అన్నారు.

**భారత్‌లో రాజకీయ దుమారం**

ట్రంప్ తాజా వ్యాఖ్యలు భారత్‌లో రాజకీయ దుమారం రేపుతున్నాయి. తాను తిరిగి అధికారంలోకిరాకుండా అడ్డుకునేందుకు విదేశీ శక్తులు ప్రయత్నిస్తున్నాయని ప్రధాని మోదీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో చేసిన వ్యాఖ్యలను ట్రంప్ తాజా వ్యాఖ్యలు నిర్ధారిస్తున్నాయని బీజేపీ ఐటీ విభాగం అధ్యక్షుడు అమిత్ మాలవీయ గురువారం 'ఎక్స్'లో వరుస పోస్టులు పెట్టారు. భారత ప్రయోజనాలను దెబ్బతీసే విదేశీ శక్తులకు రాహుల్ ఆయుధంగా మారారని ధ్వజమెత్తారు. దశాబ్దాలుగా యూఎస్ఎయిడ్ ద్వారా భారత్‌లోని సంస్థలకు అందుతున్న సాయానికి సంబంధించి ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ డిమాండ్ చేశారు.

**నాటో దేశాలన్నింటి నుంచి అమెరికా సేనల ఉపసంహరణ?**

సౌదీ అరేబియాలో ఈ వారం జరగనున్న అమెరికా, రష్యా చర్చల అనంతరం అన్ని నాటో దేశాల నుంచి అమెరికా సేనలను ఉపసంహరించనున్నట్టు జర్మనీ పత్రిక 'బిల్డ్' తాజాగా కథనాన్ని ప్రచురించింది. అయితే, ఈ కథనాన్ని ఇంతవరకు వైట్‌హౌస్ నిర్ధారించలేదు.

# జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం

మ్మూకశ్మీర్‌కు సంబంధించి పాకిస్థాన్ పర్యటనలో తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితమని, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీప్ జైశ్వాల్ అన్నారు. వారంవారం జరిపే మీడియా సమావేశంలో జైశ్వాల్ శుక్రవారంనాడు మాట్లాడుతూ, ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన తెలియజేసిందని చెప్పారు. భారతదేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారానికి సంబంధించి ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోందని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద విధానమే జమ్మూకశ్మీర్‌కు అసలైన ముప్పని అన్నారు.

**ఎర్డోగాన్ ఏమన్నారు?**

పాక్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా ఎర్డోగాన్ కశ్మీర్ అంశంపై మాట్లాడారు. కశ్మీర్ సమస్యను ఇండియా, పాకిస్థాన్ చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణంగా ఉభయదేశాలు చర్చించుకోవాలన్నారు. కశ్మీర్ సోదరులకు తాము సంఘీభావం తెలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు.

**జమ్మూకశ్మీర్‌పై భారత్ వైఖరి ఏమిటి?**

కేంద్ర పాలిత ప్రాంతాలైన జమ్ము, కశ్మీర్, లద్దాఖ్‌లు భారతదేశంలో అంతర్భాగమని భారత్ పదేపదే స్పష్టం చేస్తోంది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను 2019 ఆగస్టు 5న రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. తిరిగి రాష్ట్ర హోదా కల్పించే దిశగా ఇటీవల జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు సైతం నిర్వహించింది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## పెద్దేముల్లో ఇంటిపన్ను వసూలు.



పెద్దేముల్ ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):
పెద్దేముల్ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం పంచాయతీ సిబ్బంది ఇంటి పన్ను వసూలు చేశారు. ప్రతి ఇంటికి తిరిగి ఇల్లు టెక్స్ కట్టాలని ఇంటి యజమానికి సూచించారు. కాగా ఇంటి పన్ను చెల్లించిన కుటుంబానికి.. పన్ను చెల్లించినట్లు రషీద్ సమర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది కారోబార్ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఇల్లు టెక్స్ కట్టుకోవాలని సూచించారు. ఇల్లు టెక్స్ చెల్లించి.. పంచాయతీ అభివృద్ధిలో గ్రామ ప్రజలంద భాగస్వాములు కావాలని కోరారు. ఇంటి పన్ను కట్టడం ద్వారా గ్రామంలో త్రాగునీరు, డ్రైనేజీ సిస్టం, వీధి దీపాలు, పారిశుధ్య సదుపాయాల అభివృద్ధికి ఇంటి పన్ను ఉపయోగపడుతుందని అన్నారు. ఇంటి పన్ను చెల్లిస్తే, మీ పేరు రికార్డు లోకి నమోదు చేస్తామని స్పష్టం చేశారు. తద్వారా యజమానికి ఇంటి పైన పూర్తి అధికారం ఉంటుందని అన్నారు. ఇంటి పన్ను ఎలాంటి బకాయి లేకుండా ఎప్పటికప్పుడు పన్నులు చెల్లించడం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే వివిధ సంక్షేమ పథకాలకు అర్హులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ మెన్ అంబరయ్య, సఫై కార్మికుడు సంఘప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ పంచాయతీ కార్యదర్శి గా లాలప్ప బాధ్యతల స్వీకరణ.




పెద్దేముల్ ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):
పెద్దేముల్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా లాలప్ప శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా, ఇదివరకు తాండూర్ మండల్ కోటబాస్పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన లాలప్ప.. పెద్దేముల్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా నియామకమయ్యారు. ఇదిలా ఉంటే ఇదివరకు పెద్దేముల్ గ్రామపంచాయతీకి ఇన్చార్జ్ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన రమేష్ కు కొండాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా లాలప్ప మాట్లాడుతూ... పెద్దేముల్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందిస్తానని అన్నారు. కాగా గ్రామంలో ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, ప్రతి ఒక్కరు తమకు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

## శంషాబాద్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):
శంషాబాద్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల ఆధునిక సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. నేటి యువత జంక్ ఫుడ్ లతో పోషకాలు ఉన్న వంటకాలను, సాంప్రదాయ వంటకాలను, మర్చిపోతున్న తరుణంలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ను నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి,కౌన్సిలర్ రేఖ గణేష్ గుప్తా,మాజీ ఏఎంసీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మండల పార్టీ ప్రెసిడెంట్, కాలేజ్ ప్రిన్సిపల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల సవరణకు వసూళ్ల పర్వం

**-బర్త్ సర్టిఫికేట్ రూ.3 వేలు, ఆధార్ రూ.5 వేలు**

**-ఆధార్, బర్త్ సర్టిఫికెట్‌లో తప్పుల సవరణకు విద్యార్థుల తల్లిదండ్రులు తిప్పలు**

**- రూ.5వేల వరకు వసూలు చేస్తున్న దళారులు**




హైదరాబాద్ ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):
నగరంలో విద్యార్థుల తల్లిదండ్రులకు నిద్ర కరవైంది. ఓ వైపున కేంద్ర ప్రభుత్వం చెప్పిందంటూ పాఠశాలలు అపార్ ఐడీ కోసం విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి పెంచుతున్నాయి. సరే కావాల్సిన పత్రాలను అందజేద్దామని స్కూల్?కు వెళ్తే ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణపత్రంలో పేర్లు సరిపోలట్లేదు. కొంతమంది పిల్లలకు ఆధార్‌కార్డులే లేవు. అలాంటి వారందరితో మీసేవా కేంద్రాలు కిక్కిరిసిపోతున్నాయి. ఇదే అదనుగా తీసుకుని దళారులు రెచ్చిపోతున్నారు. జనన ధ్రువీకరణపత్రానికి(బర్త్? సర్టిఫికెట్) రూ. 3 వేలు, ఆధార్?కార్డు సవరణకు రూ. 5 వేలు అంటూ కొన్ని చోట్ల దందా చేస్తున్నారు. జీహెచ్?ఎంసీలో అవసరం లేని డాక్యుమెంట్లను అడుగుతూ ఆయా దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు.

**పెండింగ్‌లో 9వేల దరఖాస్తులు**

కోఠి ప్రసూతి, ఇతర ఆసుపత్రులకు కాన్పుల కోసం వివిధ జిల్లాల నుంచి పేద, మధ్య తరగతి కుటుంబాలు వరుస కడుతుంటాయి. ఆసుపత్రుల్లోని కొందరు సిబ్బంది జీహెచ్ఎంసీకి ఇచ్చే ఆన్‌లైన్ రికార్డుల్లో తల్లిదండ్రుల పేర్లను తప్పుగా నమోదు చేస్తున్నారు. కొన్నేళ్లకు పాఠశాలలోనో, ఆధార్ కార్డు కోసమో సర్టిఫికెట్‌లోని తప్పులను సవరించుకోవాల్సిన ఇబ్బందికర పరిస్థితి తలెత్తుతోంది. అప్పుడు జిల్లాల నుంచి అర్జీ చేసుకుంటే జీహెచ్ఎంసీ అధికారులు తిరస్కరిస్తారు. ఇక్కడికొచ్చి అప్లికేషన్ సమర్పించి, మధ్యవర్తి ద్వారా ముడుపులు చెల్లించుకుంటేనే సర్టిఫికెట్ జారీ అవుతోంది. నగరంలోని 30 సర్కిళ్లలో కలిపి ప్రస్తుతం జీహెచ్ఎంసీ వద్ద సవరణ కేటగిరీలోని దరఖాస్తులు 9,000 ఉండటమే అందుకు నిదర్శనం.

**ఉప్పల్ సర్కిల్‌లో**

ఉప్పల్ సర్కిల్‌లోని సహాయ మున్సిపల్ కమిషనర్ రోజుకు లెక్కపెట్టి 20దరఖాస్తులను మాత్రమే పరిశీలించి, డిజిటల్ 'కీ'ని సంచిలో వేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆమె వద్ద ఎనిమిది వందల అర్జీలు పెండింగులో ఉన్నాయి. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రులు ఉన్న మెహిదీపట్నం, బేగంపేట, మలక్‌పేట, గోషామహల్ తదితర సర్కిళ్లలో 500-800 దరఖాస్తులు పెండింగులో ఉండటం గమనార్హం.

**-మూడు పత్రాలు ఎందుకు?**

తల్లిదండ్రుల పేర్ల సవరణకు సంబంధించి జీహెచ్ఎంసీ 3 రకాల ధ్రువీకరణపత్రాలను సమర్పించాలని చెబుతోంది. అందులో వివాహ నమోదు సర్టిఫికెట్‌ను(మ్యారేజ్? సర్టిఫికెట్) తప్పనిసరి చేశారు. చట్టం ప్రకారం, సర్కారు జారీ చేసినటువంటి పత్రాల్లో ఏవేనీ రెండింటిని సమర్పిస్తే సరిపోతుంది. వివాహ ధ్రువీకరణపత్రాన్ని ఎందుకు తప్పనిసరి చేశారని అధికారులను వివరణ కోరగా వారు సమాధానాన్ని చెప్పలేకపోయారు. కిందిస్థాయిలోని సహాయ మున్సిపల్ కమిషనర్లు, సహాయ వైద్యాధికారులు జనన, మరణ ధ్రువీకరణపత్రాల(బర్త్, డెత్? సర్టిఫికెట్?) జారీని అదనపు బాధ్యతగా భావిస్తున్నారని, సరిగా పని చేయడం లేదంటూ సదరు అధికారి వాపోయారు. గ్రేటర్?లో ఏటా నమోదయ్యే జననాలు 2.2 లక్షలు నుంచి 2.5 లక్షలు ఉండగా, ధ్రువీకరణ పత్రాల్లో సవరణ కోరుతూ వచ్చే దరఖాస్తులు 40 వేల నుంచి 45 వేల వరకు ఉంటున్నాయి.

**-ఈ ప్రశ్నలకు బదులేది?**

- తల్లిదండ్రుల పేర్ల సవరణ కోసం వివాహ నమోదు సర్టిఫికెట్ ఎందుకు తప్పనిసరి?
- సర్టిఫికెట్‌లో సవరణ కోసం రెండింటికి బదులు 3 రకాల పత్రాలను ఎందుకు అడుగుతున్నారు?
- మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు సమర్పిస్తే జీహెచ్ఎంసీలో తిరస్కరిస్తున్నారు.
- ఆ విషయాలను పౌరుడికి ఎవరు చెప్పాలి?
- సరైన కారణం చెప్పకుండా తిరస్కరించడం ఏంటి?

# మార్కెట్ మాయాజాలంలో దివాళ తీస్తున్న రైతులు



**-మిర్చి కొనుగోలలో నాణ్యత ప్రమాణాల కొలమానం లేకపోవడం అన్యాయం**

**-ఖమ్మం,కేసముద్రం వ్యవసాయ మార్కెట్లను సందర్శించి పరిశీలించిన ఏఐకేఎఫ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర బృందం**



కేసముద్రం,ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను మార్కెట్ మాయాజాలంలో సరైన గిట్టుబాటు ధర రాక దోపిడికి గురవుతూ దివాలా తీస్తున్నారని అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్,ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. శుక్రవారం రోజు అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకెఎఫ్, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఖమ్మం,కేసముద్రం వ్యవసాయ మార్కెట్లను సందర్శించి రైతుల పంటలు కొనుగోలను పరిశీలించి రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఆయా మార్కెట్ చైర్మన్లు సిబ్బందితో మార్కెట్ వసతులపై చర్చించారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ సోమిడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించే అన్ని పంటలకు శాస్త్రీయ పద్ధతిలో నిర్ణయించకపోవడం వల్ల దళారులు వ్యాపారులు కుమ్మక్కై అతి తక్కువ ధర కొనుగోలు చేస్తున్నారని,దాంతో పెట్టిన పెట్టుబడి సైతం రాక రైతులు ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేయబడుతున్నారని, ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే మిర్చి పండించిన రైతులని ధరలు భారీగా పడిపోవడంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాని పరిస్థితులలో మిర్చి రైతులు ఆందోళనతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్లో సరైన మార్కెట్ ధర రావడంలేదని దోపిడీ ఎక్కువగా ఉన్నదని చాలామంది రైతులు ఖమ్మం మార్కెట్ రావడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. కేసముద్రం మార్కెట్లో ఈనామ్ విధానంతో పంటల కొనుగోళ్లవల్ల రైతులకు మేలు జరుగుతుందని పాలకులు చెప్పినప్పటికీ ఆచరణలో అందుకు విరుద్ధంగా నడుస్తుంది అన్నారు.నూతన వ్యవసాయ మార్కెట్ విధానం అమలు అయితే ప్రభుత్వ మార్కెట్ సిస్టం దెబ్బతిని మార్కెట్ వ్యవస్థ పూర్తిగా కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలన్నా ఉత్పత్తి ఖర్చులు తగ్గాలన్న మార్కెట్లో కనీస వసతులు ఉండాలన్న రాజకీయాలకతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.రైతాంగ సమస్యలపై ఉద్యమ కార్యచరణ చేపట్టనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి,తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఓదేల రాజన్న, శ్రీనివాస్ ,లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే.చిన్నారి చిత్తారు గీతాన్ష్ సంతాప కార్యక్రమం లో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

ఖమ్మం,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):
అఖిల భారత యాదవ మహాసభ నాయకులు,సిపిఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కృష్ణ మనవడు చి. గీతాన్ష్ ఐదు రోజుల క్రిందట అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఆ చిన్నారి యొక్క సంతాప కార్యక్రమం వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్,జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తార సింహాద్రి యాదవ్ పాల్గొని చి. గీతాన్ష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.చిన్నపసి వయసులోనే కేవలం నాలుగేళ్ల ప్రాయంలో దురదృష్టవశాత్తు నూరేళ్లు నిండటం చాలా దురదృష్టకరమని,కుటుంబం యొక్క బాధ చాలా విషాదకరమని,ఆ లోటును ఎవరు పూడ్చలేరని విచారం వ్యక్తం చేశారు.కల్లాకపటం తెలియని ఆ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి




తెలియజేసి,ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు చిట్టెమ్మ, పుచ్చకాయల కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్,చేతుల నాగేశ్వరరావు,మొరిమేకల కోటయ్య,పుచ్చకాయల కోటయ్య పురం అంజన్ కుమార్,మూడుముంతల గంగరాజు బండారు ప్రభాకర్ సిరిపరపు ప్రభాకర్,శీలం పుల్లయ్య,సింగం వెంకన్న మరియు యాదవ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులుగా కోట రఘునందన్



నాంపల్లి,ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):
నల్గొండ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నాంపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గా కోట రఘునందన్ ను జిల్లా అధ్యక్షుని సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కామర్తపు మురళీ,జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్టబతుల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గుర్రం శ్రీరాములు, సంగెం పరందాములు, నల్గొండ జిల్లా యువజన అధ్యక్షులు పెండం ధనుంజయ, మండల యువజన అధ్యక్షులు గుర్రం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):
యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన భీమనబోయిన ముసలయ్య యాదవ్ కుమారుని వివాహం వెంకిర్యాల లక్ష్మీ గార్డెన్ లో జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశర్వదించారు.

## ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రఘు వర్మ గెలుపుకి కృషి చేయండి

**-జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి**




విశాఖపట్నం, ఫిబ్రవరి21(ప్రజాక్షేత్రం):
ఉపాధ్యాయ శాసనమండలికి జరగబోయే ఎన్నికలలో పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మకి కూటమి మద్దతు ఇచ్చిందని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు.శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం నాయకులు కార్యకర్తలతో విజయనగరం టిడిపి నాయకులు,ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు రవిశేఖర్ తో కలిసి గండి బాబ్జి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలోనే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో టిడిపిని గెలిపించారని గుర్తు చేశారు.ఇప్పుడు మన ప్రభుత్వం హయాంలో జరుగుతున్న ఎన్నికలలో కూటమి మద్దతు ఇస్తున్న పాకలపాటి రఘువర్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు,ఉత్తర నియోజకవర్గం టిడిపి నాయకులు వెల్లంకి శ్రీ భరత్ జిల్లా నాయకులు,వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలకు నంబర్ స్టిక్కర్లు అందజేసిన సీఐ రమేష్

భద్రాచలం,ఫిబ్రవరి 21,(ప్రజాక్షేత్రం):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సొంత ఖర్చులతో పట్టణంలోని సుమారు 1500 ఆటోలకు



గుర్తింపు కొరకు నంబర్ స్టిక్కర్లను సీఐ రమేష్, ట్రాఫిక్ ఎస్ ఐ మధు ప్రసాద్ అందజేశారు. ఆటో ఏరియా వైజ్ గా నంబర్స్ స్టిక్కర్స్ ను పోలీస్ అధికారులు అంటించారు. ఆటో లకు ప్రత్యేక నెంబర్ గల స్టిక్కర్లు ఉండటం వల్ల ప్రయాణికులు గానీ,పోలీస్ లు గాని తొందరగా ఆటోలను గుర్తించుట కొరకు పోలీసులు స్టిక్కర్లు అందజేశారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శనివారం 22 - 02 - 2025

# సిటీ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆటో రిక్షా డ్రైవర్స్ రోడ్ సేఫ్టీ సెమినార్

**-ప్రమాదాలు నివారణలో ఆటో డ్రైవర్లు భాగస్వామ్యం అవ్వాలి**
**- సిటీ పోలీస్ కమిషనర్ శంకాబ్రత బగ్చి**
**-రహదారి భద్రత పరిష్కారాలు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం**



**విశాఖపట్నం,ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):**
విశాఖ దక్షిణ నియోజకవర్గం సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు సిటీ పోలీస్ కమిషనర్ శంకాబ్రత బగ్చి.సిటీ నలుమూలల నుంచి సుమారు 300 మంది ఆటో డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్రైవర్ల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అలాగే మరో నెల నుంచి జిల్లా పరిధిలో కొత్త ఆటో కొనుగోలుదారులకు శుభవార్త తెలియజేశారు. ఇప్పటివరకు ఉన్న నిబంధనను సడలిస్తూ ఏ జిల్లాలో ఆటో కొనుక్కుంటే ఆ జిల్లాకే రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని తెలియజేశారు.ఇన్సూరెన్స్ లు ఏర్పాటు చేసుకోవడం వల్ల జరిగే లాభాలను తెలియపరిచారు.ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా క్లెయిమ్ చేసుకోవాలో రోడ్డు భద్రత హెల్ప్ లైన్ నెంబర్లు ఏ విధంగా ఉపయోగించుకోవాలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్లు కూడా ప్రాతినిత్యం వహించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు రాష్ డ్రైవింగ్ చెయ్యరాదని ఆయన అన్నారు.ప్రజా రవాణాల్లో మధ్యతరగతి కుటుంబాలకు ఆటోడ్రైవర్లు కీలకమని ప్రయాణికులతో స్నేహభావంగా పలిసిమెలిసి నేరాలు పెరగకుండా డ్రైవర్లు సహకరించాలని కోరారు. బహిరంగ మద్యపానం నిషేధం అని ఆటోలో కూర్చొని కొంతమంది డ్రైవర్లు మద్యం సేవిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో గాజువాక 86 ఆటో స్టాండ్ల యూనియన్ ప్రెసిడెంట్ గొలగానే అప్పలరాజు ( నాయుడు )ఆటో డ్రైవర్ల సమస్యలను తెలియపరిచారు. చదువుకున్న ఉపాధి లేకపోవడం వలన అసంఘటిత కార్మికులుగా రవాణా రంగంలో జీవన భృతి పొందుతున్నామని ఆటోలు అద్దెకు తీసుకుంటూ జీవన ప్రయాణం కొనసాగిస్తున్న వారు ఎంతోమంది ఉన్నారని ఆయన అన్నారు. మా రంగంపై ఆర్టీవో అధికారులు మైక్రో ఫైనాన్సర్లు కోలుకోలేని ఫైన్లు విధిస్తున్నారని ఆయన ఆవేదన ఎట్టిపరిచారు.ఆర్టిఏ తనిఖీల్లో ఫిట్నెస్ లేని వాహనాలు దొరికితే ఒక్కొక్కసారి పదివేల రూపాయలు పెనాల్టీలు వేస్తున్నారని ఈ రంగంలో జీవన ప్రమాణాలే తక్కువగా ఉన్న సమయాన్నిలో అంత పెద్ద మొత్తంలో డబ్బులు కట్టాలంటే డ్రైవర్లు పరిస్థితి అధోగతిగా మారుతుందని ఆయన తెలిపారు. ఒక్కసారి తనిఖీల్లో దొరికిన డ్రైవర్ని మందలిస్తూ మరోసారి కూడా అది రిపీట్ చేస్తే ఆ పెనాల్టీని కొనసాగించాలని అభ్యర్థన యూనియన్ తరపున చేస్తున్నామని ఆయన అన్నారు. మైక్రో ఫైనాన్సర్లు శృతిమించుతున్నారని అడ్డగోలుగా మైక్రో ఫైనాన్స్ లు అపరాధ రుసుములు వేస్తూ డ్రైవర్ల రక్తాన్ని జలగల పిలుస్తున్నారని కొంతమంది ఫైనాన్సర్లు ఇన్ టైం కి పేమెంట్లు ఇచ్చేసిన ఎన్వోసీలు ఇవ్వకుండా పదేపదే ఏడిపిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఆటో ఐడెంటిఫికేషన్ నెంబర్ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పోలీస్ నెంబర్లు అలాట్మెంట్ జరిగేటప్పుడు స్టేషన్ కి ఒక రంగు ఏర్పాటు చేయగలిగితే ఆ కలర్ ద్వారా ప్రమాదాలు జరిగేటప్పుడు ఐడెంటిఫికేషన్ కి ఈజీ అవుతుందని సీసీ కెమెరాల్లో కూడా ఆ రంగు కనిపిస్తుందని సుదూర ప్రదేశాలలో నుంచి ఫోటోలు తీసేటప్పుడు ప్రయాణికులు బ్యాగులు మరిచిపోయారని ఆ ఆటోలో గంజాయి తరలిస్తున్నారని ఎన్నో కథనాలు వస్తున్నాయని ఆటో డ్రైవర్లు జీవన భృతి కొనసాగించాలనుకుంటారే తప్ప నేరప్రవిత్తులో కొనసాగడానికి ఇష్టపడమని ఆయన అన్నారు.కొన్ని సందర్భాల్లో అలాంటివి గుర్తించేందుకు కూడా ఈ రంగు దూరం నుంచి చూసిన ఫలానా పోలీస్ స్టేషన్ అనే ఈజీ ఐడెంటిఫికేషన్ కి ఒక నామమాత్రపు ముద్రగ ఉపయోగపడుతుందని ఆటో కార్మికుల తరఫునుంచి సిటీ పోలీస్ కమిషనర్ కి యూనియన్ ప్రెసిడెంట్ తెలియపరిచారు. కార్యక్రమంలో గాజువాక 86 ఆటో స్టాండ్ల యూనియన్ రథసారథులు మరియు రెడ్డి శీను,అప్పారావు,మురళి పాల్గొన్నారు.

# రైతులకు యూరియా,క్రాప్ లోన్ అందజేసిన సింగల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి



**నాంపల్లి,ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):**
నాంపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘ కేంద్రంలో రైతులకు యూరియా మరియు క్రాప్ లోన్స్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా పాలన సాగుతుందని తెలిపారు. రైతులకు పెట్టుబడికి క్రాప్ లోన్స్ రూ. 50 లక్షలు మంజూరు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ వెంకట్ రెడ్డి హరీష సహకార సంఘ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ అండదండలతో పంచాయతీ సెక్రెటరీ ఓవరాక్షన్

**- రికార్డులో ఇల్లు మార్పిడి కొరకు 17వేలు రూపాయలు వసూలు చేసిన పంచాయతీ సెక్రెటరీ.**
**-గోపులారం పంచాయతీ సెక్రెటరీ ఇష్టారాజ్యం.**
**-మహా అయితే సస్పెండ్ చేస్తారు అంతకుమించి ఏం చేస్తారు మీరు.**
**-పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు వినతిపత్రం**




**కొండాపూర్,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):**
గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామంలోని పూర్తి బాధ్యతలు పంచాయతీ సెక్రటరీలు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలో గోపులారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ తమ ఇష్టానుసారంగా విధులకు గైరహాజారు కావడంతో,సమయపాలన పాటించకపోవడంతో తమ గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు అందడం లేదని, ప్రభుత్వం చేపట్టిన సర్వేలు ప్రైవేట్ వ్యక్తులతో చేయించడం,పంచాయతీ సెక్రెటరీ నిర్లక్ష్యం వల్లనే సరైన అర్హులకు లబ్ధి చెందలేదని, ప్రభుత్వ పథకాలు మాకెందుకు రాలేదని కార్యదర్శిని అడగగా.. దబాయిస్తూ.. పథకాలకు మాకు ఎలాంటి సంబంధం లేదని మా పై అధికారులకు ఫిర్యాదు చెయ్యండి అని అంటున్నారు అని అన్నారు . గోపులారం గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాస్ కి వినతి పత్రం గ్రామ ప్రజలు అందజేశారు.

**ప్రశ్నిస్తున్న గ్రామస్తుల నోటికి తాళాలు వేసి ఇబ్బంది పెడుతున్న సెక్రెటరీ,మాజీ సర్పంచ్.**

ఇల్లు మార్పిడి కొరకై చర్ల గోపులారం గ్రామానికి మంగలి శ్రీకాంత్ అనే వ్యక్తి రూ. 17వేల చెల్లించినప్పటికీ కేవలం రూ. 5 వేల రసీదు ఇచ్చి మిగతా రూ. 12 రసీదు ఇవ్వకుండా అతని ఇల్లు రికార్డులో మార్పిడి చేయకుండా మూడు గంటలు గ్రామపంచాయతీలో ఉండమని చెప్పి చివరికి మాకు తెలియదు. పై అధికారుల దగ్గరికి వెళ్లి ఏమన్నా చేసుకో నేను సంతకం పెట్టా అని పంచాయతీ సెక్రెటరీ గ్రామస్తులతో వాగ్వాదం చేసుకోంది.

# రామన్నపేట లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన లీగల్ సర్వీసెస్



**వలిగొండ,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):**
రామన్నపేట మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో వలిగొండలోని శాంతి నిలయం బాలికల వసతి గృహం టేకులసోమవారం గ్రామంలో, గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమమును చైర్మన్ అకస్మిక తనిఖీలు నిర్వహించారు.బాలికల వసతి గృహములో విద్యార్థుల వసతులు భోజన సదుపాయాలు,బాత్రూంలో ఇతర సౌకర్యాల తదితర అంశాలపై రికార్డులు పరిశీలించారు.మానసిక వికలాంగుల ఆశ్రమంలో వారికి కల్పిస్తున్న వసతులు సౌకర్యాలు,మౌలిక సదుపాయాల కల్పన విషయమై తదితరులు రికార్డులను పరిశీలించి వారిని అడిగి తెలుసుకున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ







**మునుగోడు,ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):**
మునుగోడు మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రి, ఎంపీ,ఎంఎల్ఏ,వివిధ రకాల అధికారులుగా,ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌస్ బాబా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, శ్రీకాంత్, అన్నమేరి, మరియమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం చూపు సోషలిజం వైపు

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం**



**చండూరు ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):**
సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం అంతిమంగా సోషలిజమేనని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలోని రెడ్ బుక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ దేశంలో పేదరికం దరిద్రం నిరుద్యోగం, తీవ్రమైన ఆర్థిక అసమానతల తో పాటు సమస్త సమస్యలకు అంతిమ పరిష్కారం సోషలిజం మాత్రమేనని వారన్నారు. 1848లో మార్క్స్ ఎంగిల్స్ రాసిన కమ్యూనిస్టు మేనిఫెస్టో ప్రపంచ చరిత్ర గతిని మార్చిన ఒక మహా పుస్తకం అని దాని ఆధారంగానే ఈ ప్రపంచంలో అనేక విప్లవాలకు అంకురార్పణ జరిగిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తూ దేశ సంపదను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు ధారా దత్తం చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలపై ప్రజలు ప్రశ్నించకుండా మతతత్వాన్ని రెచ్చగొడుతూ ప్రజలను విభజిస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50 లక్షల 65 వేల 345 కోట్ల బడ్జెట్ కార్పోరేట్ శక్తులకే తప్ప దేశ ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చిలో పెట్టబోయి రాష్ట్ర బడ్జెట్ ఇచ్చిన హామీల అమలకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# కొండాపూర్ లో ఎమ్మెల్సీ ప్రచారం చేసిన బిజెపి నాయకులు.

**-కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించండి.**
**-పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి.**



**కొండాపూర్,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):**
కొండాపూర్ పట్టభద్రులను ఆకర్షించడంలో బీజేపీ పట్టభద్రులను ఆదర్శించుకుంటూ మండల పరిధిలోని గ్రామ గ్రామాన బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న జరగనుండడంతో బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి భరీలో దిగగా టీచర్స్ ఎమ్మెల్సీ కొమురయ్య తరపున కొండాపూర్ మండలంలో బిజెపి నేతలు భారీగా ఓటర్ల దగ్గరికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు.బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని కావున కమలం గుర్తుకు ఓటేసి బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థులను గెలిపించాలని మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎల్లయ్య,సత్యమ్మ,గొల్ల మల్లేశం,నరేన్ దేశ్పాండే సాయికుమార్ బిజెపి కార్యకర్తలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జెర్రిపోతుల బిక్షమయ్య గౌడ్ మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

**-సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**



**చండూరు ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):**
మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జెర్రీ పోతుల భిక్షమయ్య ప్రజాసంఘాలలో చురుకుగా పాల్గొని గీత కార్మిక సంఘం కూలి సంఘాల్లో పాల్గొని ముందు నడిచినటువంటి కామ్రేడ్ బిక్షమయ్య అకాల మరణం పార్టీకి తీరనిలోటని సుధాకర్ రెడ్డి అన్నారు. వారి కుటుంబానికి సిపిఎం పార్టీ నల్గొండ జిల్లా కమిటీ పక్షాన ప్రగాఢ సానుభూతి ప్రకటించి వారికి ఎల్లవేళలా అండదండలు ఇస్తామని ఆయన అన్నారు వారి కుమారుడు అయిన జెర్రీపోతుల ధనంజయ గౌడ్ పార్టీలో చండూరు మండల కార్యదర్శిగా పనిచేస్తూ చురుగ్గా పాల్గొంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాడని ఆయన సహకారంతో ముందుకు నడిచేవాడని వారు కొని ఆడారు ఈ సంతాపం తెలియజేసిన వారిలో కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం చిన్నపాక లక్ష్మీనారాయణ పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి మల్లం మహేష్ సిఐటియు మండల నాయకులు లింగయ్య వెంకటేశ్వర్లు పగిళ్ల బిక్షం, నల్లగంటి లింగస్వామి, కత్తుల సైదులు, హమాలి సంఘం నాగరాజు, యాదయ్య తదితరులు ఉన్నారు.

# విద్యా రంగ సమస్యలపై ప్రస్తావించే ప్రజా నాయకుడు అలుగువెల్లి నర్సిరెడ్డి ని గెలిపించండి

**-ప్రజా ఉద్యమ వేదిక జిల్లా కన్వీనర్ బండ శ్రీశైలం**



**గట్టుప్పల,ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):**
గట్టుప్పల మండల కేంద్రంలోని మండల వ్యాప్తంగా ఉన్న 21 మంది ఉపాధ్యాయ ఓటర్లకు పత్రికా ప్రకటన ద్వారా మనవి ప్రజా సమస్యలే తన ఎజెండగా విద్యారంగ సమస్యలపై గల మెత్తే నర్సిరెడ్డి ని గెలిపించాలని గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన నర్సిరెడ్డి ఎమ్మెల్సీ నిధులు మొత్తం విద్యాభివృద్ధికై ఖర్చు పెట్టడం జరిగింది.ప్రజా సమస్యలపై విద్యార్థి సమస్యలపై స్కూలు సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి మొదటి 1 ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ఉద్యమ వేదిక రాష్ట్ర నాయకులు కట్ట నరసింహ, మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్,ప్రజా ఉద్యమ వేదిక నాయకులు కర్నాటి వెంకటేశం,ఖమ్మం రాములు బొబ్బల చంద్రయ్య పెదగాని, నరసింహ బండ లింగయ్య, కర్నాటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి మహోత్సవములు గోడ పత్రిక ఆవిష్కరించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు




**పెందుర్తి, ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):**
పెందుర్తి నియోజకవర్గం పెదగంట్యాడ మండలం అప్పికొండా గ్రామం లో 26.02.2025 తేదీన మహా శివరాత్రి సంద్భంగా శ్రీ శ్రీ శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానంలో యొక్క గొడ పత్రికను ఆవిష్కరించిన జనసేనా పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు వీరితోపాటు కాకి బాబు, పరదేశి, పాల అచ్చులు నాయుడు, నక్క శ్రీను, కొండబాబు, గౌరీ నర్సింగ్, కే పార్వతి ఈ యొక్క గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉప్పల గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేసిన ఎస్ఐ




**ఐజ,ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):**
ఐజ మండల పరిధిలోని ఉప్పల గ్రామంలో జడ్. పి. హెచ్. ఎస్ లో సిందనూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మూలగుండం రామకృష్ణ అయ్య,ఉప్పల క్యాంపు నుండి ఉప్పల గ్రామానికి రోజు స్కూల్ కి నడుచుకుంటూ వెళుతున్న స్కూలు పిల్లలను చూసి మానవతా దృక్పథంతో 16 మందికి స్కూల్ పిల్లలకు సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐజ ఎస్సై శ్రీనివాసరావు హాజరై విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ ఈ కార్యక్రమంలో ఐజ మండలం ఎంఈఓ డి. రాములు,ఉప్పల్ జిహెచ్ఎం హెడ్మాస్టర్ బలరాం, సిందనూరు మాజీ సర్పంచ్ నరసింహులు,సత్య రెడ్డి సోమశేఖర్ రెడ్డి,భీమన్న అంజన్న,వెంకటేశు బాబు, ఏక్లాస్ పురం మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్,లక్ష్మన్న, తిమ్మారెడ్డి,మాజీ ఎంపిటిసి కర్రన్న,మాజీ ఎంపిటిసి కృపానందం,ముఖ్య లాల్ గౌడు,మహేష్,నరసిములు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారుల బిల్లు పెట్టాలి:జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్

**వలిగొండ,ఫి బ్రవరి 21 (ప్రజాక్షేత్రం):**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారుల సంక్షేమ ఏర్పాటు కోసం వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారుల బిల్లు పెట్టాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. శుక్రవారం రోజున ఆయన విలేకరు సమావేశంలో మాట్లాడుతూ...ఇప్పుడు ప్రభుత్వం నడుస్తుందంటే ఉద్యమకారుల ఫలితమే అనే దాన్ని గుర్తించుకోవాలని అన్నారు.అనేక ఇబ్బందులతో, పోరాటాలతో, త్యాగాలతో,బలిదానాలతో, రాష్ట్రాన్ని సాధిస్తే,గత 10 సంవత్సరాల కాలంలో, ఉద్యమకారుల చరిత్ర ఊసే ఎత్తకుండా చేశారని అన్నారు. ఇప్పుడు నడుస్తున్న ప్రజా ప్రభుత్వమైనా, ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తుందని నమ్మకము ఉన్నదని ఆ నమ్మకాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 30 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలంతో పాటు ,మిగతా రాయితీలు కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని క్రిస్టఫర్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ సమావేశంలో,పబ్బు లక్ష్మయ్య,రమేష్, విజయలక్ష్మి, సత్తయ్య, లింగయ్య,యాదయ్య పాల్గొన్నారు.

## కుంభమేళలో స్నానమాచరించిన ఆర్మూర్ ఎమ్మెల్యే

**ఆర్మూర్, ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):**
మహా కుంభమేళలలో పుణ్య స్నానమాచరించిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి దంపతులు శుక్రవారం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సతీమణి పైడి రేవతి రెడ్డి తో కలిసి త్రివేణి సంఘంలో స్నానమాచరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లకు మహా కుంభమేళ జరుగుతుంది అని హిందువులు వివిధ రూపాల్లో ఉన్న ప్రకృతిని కూడా దైవంగా భావిస్తారని



అలాంటి గొప్ప ఆచారం హిందువులకు మాత్రమే ఉందని కుంభమేళా ఏర్పాట్లు బాగున్నాయని కుంభమేళతోపాటు దగ్గర్లో ఉన్న అయోధ్య మరియు కాశీని దర్శించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక

**-చిన్న,మధ్యతరహా పత్రికలకు నిభందనలు మేరకు ప్రకటనలు**

**- ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతులు**

**విశాఖపట్నం,ఫిబ్రవరి21(ప్రజాక్షేత్రం):**
చిన్న,మధ్య తరహా పత్రికల సమస్యలపై జర్నలిస్టులు అందించిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి(డిఆర్వో) భవానీ శంకర్ తెలిపారు. శుక్రవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో బ్రాడ్కాస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లకు చెందిన పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వోను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం(ఎన్ఎజె) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చిన్న,మధ్య తరహా పత్రికలకు సంబంధించిన సమస్యలను డిఆర్వోకు విపులంగా వివరించారు. అనంతరం డిఆర్వో వాటిని నిశితంగా పరిశీలించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఆయా వినతులను పంపిస్తామన్నారు. చిన్న.మధ్య తరహా పత్రికలకు నిబంధనల ప్రకారం ప్రకటనలిస్తున్నట్లు డీఆర్వో చెప్పారు. జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారం కోసం తమ వంతు సహకారం అందిస్తామని,సమన్యాయం పాటిస్తామని డి అర్ ఓ చెప్పారు. అనంతరం పాత్రికేయులతో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,అర్భన్ అధ్యక్షుడు పి.నారాయణ్ మాట్లాడుతూ అర్హతలు కలిగిన చిన్న,మధ్య తరంహా పత్రికలకు వెంటనే ఎంప్యానల్ మెంట్ ప్రక్రియను పూర్తిచేయాలని,అలా వెంటనే వీలుకాని పక్షంలో అర్హత కలిగిన పత్రికలకు సమానంగా అక్రిడేషన్లు మంజూరు



చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. ఇక చిన్నపత్రికలకు ప్రతి ఏటా ప్రకటనలిచ్చి ప్రోత్సాహం అందించాలని కోరారు. ఇళ్ల స్థలాల సమస్యతో పాటు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈనెల 28న అమరావతిలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులను తమ రాష్ట్ర కార్యవర్గంతో కలసి నివేదిస్తామన్నారు. ఇటీవల తాము నిర్వహించిన సమావేశంలో తీర్మానాలను ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు వీరు చెప్పారు. ఈ కార్యక్రమం లో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ రావు, బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు,కార్యదర్శి మదన్,చిన్న పేపర్ల అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు డిపి నాయుడు,వరప్రసాద్ ,బి ప్రసాద్ ,నెలరోజు చక్రవర్తి ,రాజశేఖర్ ,వెంకటరెడ్డి, %దీ%.నాయుడు, శ్రీలత, రేణుక, పట్నాయక్,శిరీష,వసంత్, గణేష్ రెడ్డి,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి నగర్ వైఎస్ఆర్ నగర్ నందు గల హిందూ ముస్లిం క్రిస్టియన్ సమాజానికి కేటాయించిన స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):**
నంద్యాల పట్టణం నందమూరి నగర్ వైఎస్సార్ నగర్ నందు నివసిస్తున్న దాదాపు 20 వేల మంది ప్రజల కొరకు హిందూ ముస్లిం క్రిస్టియన్ సమాజానికి కేటాయించబడ్డ స్మశాన వాటిక స్థలాన్ని వార్డు ఇంచార్జి దేరెడ్డి శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో నందమూరి నగర్ వైయస్సార్ నగర్ ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేయడంతో ఈ ప్రాంతంలో కనీస మౌలిక వసతులు లేక రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీరు సౌకర్యం లేక వీధి దీపాలు లేకపోవడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ గెలిచిన వెంటనే మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ చోరవతో నందమూరి నగర్ మరియు వైఎస్ఆర్ నగర్ ప్రాంతంలో రోడ్లు , డ్రైనేజీని వ్యవస్థను సరిదిద్దేందుకు శంకుస్థాపన చేసి శరవేగంగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వార ఇక్కడి వేలాది ప్రజల కొరకు కేటాయించిన హిందూ, ముస్లిం,క్రిస్టియన్ స్మశానవాటిక స్థలాన్ని పరిశీలించి,గత పాలకులు ఈ స్థలాన్ని కనీసం సర్వే జరిపి సరిహద్దులు కూడా వేయ్యలేని దయనీయ పరిస్థితిలో ఉ ండిపోయారన్నారు. తద్వారా ఈ ప్రాంతంలో దాదాపు 20,000 మంది హిందూ,ముస్లిం,క్రిస్టియన్ సోదరులు ఇండ్లలో ఎవరైనా చనిపోతే వారి మృతదేహాన్ని తీసుకొని ఎక్కడో పట్టణంలోని



దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ పరిస్థితిని చూసి చలించిపోయి ఎన్ఎండి ఫిరోజ్ అక్కడికక్కడే ప్రభుత్వాధికారులకు ఈ సమస్యను తెలియజేసి తక్షణం ఈ స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించి హిందూ,ముస్లిం,క్రిస్టియన్ సోదరులకు సమానంగా విభజించి వారికి ప్రహరీ గోడలు నిర్మించి హక్కు పత్రాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి ఈ సామూహిక స్మశాన వాటికను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఇక్కడి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని హామీనిచ్చారు. అదేవిధంగా నందమూరి నగర్ మరియు వైయస్సార్ నగర్ ప్రాంతాన్ని పట్టణానికి తగ్గట్టు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, పాస్టర్లు,మౌలానాలు ముస్లిం సోదరులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తిక్కస్వామి ఉరుసు మహోత్సవం.

**-ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి**

**నంద్యాల,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):**
నంద్యాల పట్టణం సాయిబాబ నగర్ లో వెలసిన హరత్ సయ్యద్ షా.. తిక్కస్వామి వారి ఉరుసు మహోత్సవంలో శుక్రవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అక్కస్వామివారికి దర్గా యందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా దర్గా కమిటీ సభ్యులు వారికి ఘనస్వాగతం పలికారు. ఈనెల 21వ తేది నుండి 24వ తేది వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న తిక్కస్వామి ఉరుసు మహోత్సవంలో భాగంగా 20వ తేది ఫకీరులచే గంధం, 21వ తేది శుక్రవారం ఉరుసు మహోత్సవం రాత్రి 7గంటలకు హాజరైన భక్తులకు అన్నదానం, 10గంటలకు కవ్వాలి, 22వ తేది రాత్రి 7గంటలకు అన్నదానం, 10గంటలకు పౌరాణిక నాటకం నిర్వహించడం జరుగుతుంది. అలాగే 23 మరియు 24 తేదీలలో స్వామి వారి జార్తలతో ఉ త్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఉ



త్సవాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తిక్కస్వామి దర్గా మందు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి,రహంతుల్లా,రసూల్ ఆజాద్,దేవనగర్ బాష, జలీల్,పెద్ద కబీర్,చిన్న కబీర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్

**-విద్యార్థులకు సకాలంలో భోజనం పెట్టకపోయినా, మెనూ పాటించకపోయినా తగు చర్యలు తప్పవు**

**- తహశీల్దార్ సునీతా ఎలిజబెత్**

**ఖమ్మం,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):**
ముదిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వండిన కూరలు, భోజనాన్ని పరిశీలించారు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మిడ్ డే మీల్స్ నిర్వాహకులకు తెలిపారు అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు




సకాలంలో భోజనం పెట్టకపోయినా, మెనూ పాటించకపోయినా తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. మధ్యాహ్నభోజన నాణ్యతను ఉపాధ్యాయులు తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):**
కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ లోకేశ్, అదేవిధంగా అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ ఐ.బాలరాజు కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ




**ఖమ్మం,ఫిబ్రవరి 21 (ప్రజాక్షేత్రం):**
శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ– పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని అన్నారు. ప్రతి మండలంలో యూరియా స్టాక్ ను రైతులకు అందుబాటులో పెట్టామని, ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎర్ల బంజార గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు, వస్తున్న దిగుబడి,మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ వివరాలు అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఆయిల్ పామ్, ఇతర హార్టికల్చర్ పంటలతో రైతులకు వచ్చే అదనపు లాభాలను రైతులకు వివరించారు. అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం అందిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను పరిశీలించారు. సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడంలో గల లాభాలను అదనపు కలెక్టర్ బాలికలకు వివరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాట్నా రాష్ట్ర స్థాయి క్రీడల కు ఎంపికైన కొండకల్ వరుణ్ గౌడ్

**-సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు కల్పన లక్ష్మణ్ గౌడ్**

**శంకర్ పల్లి ఫిబ్రవరి 21(ప్రజాక్షేత్రం):**



కొండకల్ గ్రామానికి చెందిన వరుణ్ గౌడ్ బాసర ట్రిపుల్ ఐటీ లో మొదటి సంవత్సరం చదువుతు 11వ రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ లో రంగారెడ్డి జిల్లాకు చెందిన వరుణ్ గౌడ్ సరూర్ నగర్ స్టేడియం లో జరిగిన డిస్కస్ త్రో మరియు షార్ట్ పుట్ రంగారెడ్డి జిల్లా స్థాయిలో %ణ్ూా% సాయి రెడ్డి మరియు గోపి ఆద్వర్యం లో గొల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. ఈ నెలలో 18 మరియు 19 న జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలలో డిస్కస్ త్రో ,షార్టుపుట్ లో సిల్వర్ మెడల్ సాధించాడు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.ఈ స్టాన్లీజాన్స్ మరియు జనరల్ సెక్రటరీ కె. సారంగపాణి చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకొని జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. మార్చ్ 20 తారీఖున పాట్నా లో జరగ బోయే జాతీయ క్రీడలలో వరుణ్ గౌడ్ పాల్గొనడం జరుగుతుంది. జాతీయ స్థాయికి ఎంపిక కావడం వల్ల వరుణ్ గౌడ్ తల్లి తండ్రులు జి. లక్ష్మణ్ గౌడ్ కల్పన సంతోషం వ్యక్తం చేస్తున్నారు




శనివారం 22 - 02 - 2025

ప్రజా క్షేత్రం



## అలా చేస్తే నన్ను విమర్శించే హక్కు మీకుంది

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఇటీవలే లైలా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేకపోయింది. ఈ మూవీలో విశ్వక్ సేన్ లేడీ గెటప్‌లో అభిమానులను అలరించారు. అయితే ఈ చిత్రం రిలీజ్‌కు ముందే వివాదానికి దారి తీయడంతో కలెక్షన్లపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల విషయంలో తీవ్రంగా నిరాశపర్చింది. ఈ నేపథ్యంలో హీరో విశ్వక్ సేన్ తాజాగా ఓ లేఖ విడుదల చేశారు. అభిమానులు ఆశించిన స్థాయిలో సినిమాలు చేయలేకపోయానని ట్విటర్ వేదికగా వెల్లడించారు. విశ్వక్ సేన్ తన లేఖలో రాస్తూ..'అందరికీ నమస్కారం.. ఇటీవల నా సినిమాలు అందరూ కోరుకున్న స్థాయికి చేరుకోలేకపోయాయి. నా చివరి సినిమాకు వచ్చిన నిర్మాణాత్మక విమర్శలను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నన్ను నమ్మి, నా ప్రయాణానికి మద్దతిచ్చిన నా అభిమానులకు.. నాకు ఆశీర్వాదంగా నిలిచిన వారికి హృదయపూర్వక క్షమాపణలు. నా ప్రాధాన్యం ఎప్పుడూ కొత్తదనం తీసుకురావడమే. కానీ.. ఆ ప్రయత్నంలో మీ అభిప్రాయాలను నేను గౌరవిస్తున్నా. ఇకపై నా ప్రతి సినిమా క్లాస్.. మాస్ ఏదైనా సరే అసభ్యత ఉండదు. నేను ఒక చెడు సినిమా తీస్తే.. నన్ను విమర్శించే హక్కు మీకు ఉంది. ఎందుకంటే, నా ప్రయాణంలో ఎవ్వరూ లేని సమయంలో నన్ను ప్రేమతో ముందుకు నడిపించింది మీరే' అని రాసుకొచ్చారు. 'అంతేకాకుండా నా కెరీర్ ప్రారంభం నుంచి నేను ఎంచుకున్న కథలను మీరు ఎంతగా ప్రేమించారో తెలుసు. ఇకపై కేవలం సినిమా మాత్రమే కాదు.. నా ప్రతి సన్నివేశం కూడా మీ మనసుకు తగిలేలా ఉండాలని నిర్ణయించుకున్నా. అంతే కాకుండా, నా మీద విశ్వాసం ఉంచిన నిర్మాతలు, పంపిణీదారులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. అలాగే నా కథానాయకులు, దర్శకులు, రచయితలు నాకు వెన్నెముకగా నిలిచి.. నన్ను మలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి నిర్మాణాత్మక విమర్శలకు ధన్యవాదాలు.



## తారక్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. నీల్ మొదలెట్టాడు

ఎన్టీఆర్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. గతేడాది పూజా కార్యక్రమాలతో ఈ సినిమా మొదలైంది. అయితే ఇప్పటిదాకా సెట్స్ మీదకు వెళ్లలేదు. అయితే తాజాగా ఈ సినిమా షూటింగ్ మొదలు కాబోతుందని, ఎన్టీఆర్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తారని, వచ్చే నెల మొదటివారంలో ఎన్టీఆర్ సెట్‌లో అడుగుపెటతారని వార్తలొచ్చాయి. తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూట్ మొదలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

"భారతీయ సినిమా చరిత్రలో ఒక మార్క్‌ని క్రియేట్ చేసేలా ఈ మట్టి ఎట్టకేలకు తన పాలనను స్వాగతించింది. ఎన్టీఆర్ – నీల్ సినిమా అధికారికంగా మొదలైంది. ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త యాక్షన్, వినోదం సిద్ధమవుతోంది" అని టీమ్ పేర్కొంది. చిత్రీకరణకు సంబంధించిన ఫొటోలు సైతం పంచుకుంది. ఫొటోలో ప్రశాంత్ నీల్ యాక్షన్ సన్నివేశాన్ని డైరెక్ట్ చేస్తూ కనిపించారు. ఎన్టీఆర్ ఇంకా ఈ చిత్రీకరణలో భాగం కాలేదని తెలుస్తోంది. తారక్ హీరోగా నటిస్తున్న 31వ చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందనుంది. రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా సందడి చేయనుంది. టొవినో థామస్ కీలక పాతలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.



## డాకు మహారాజ్ బ్యూటీకి అన్యాయం? నిజమేంటంటే?

సంక్రాంతి హిట్ బొమ్మ డాకు మహారాజ్ మరికొద్ది గంటల్లో ఓటీటీలోకి రానుంది. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్లకు పైగా రాబట్టింది. థియేటర్‌లో అదరగొట్టిన ఈ చిత్రం శుక్రవారం (ఫిబ్రవరి 21న) ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కానుంది. అయితే ఇటీవల ఓటీటీ రిలీజ్ డేట్ పోస్టర్‌లో ఊర్వశి రౌతేలాను మిస్ చేయడంతో ఫ్యాన్స్ ఫైరయ్యారు. దీంతో మరో పోస్ట్‌లో ఊర్వశి రౌతేలా సహా డాకు మహారాజ్ మూవీలో నటించిన ప్రధాన పాత్రలు అందరూ ఉండేలా జాగ్రత్త తీసుకున్నారు.

ఊర్వశి రౌతేలా ఈ మూవీలో కేవలం ఐటం సాంగ్‌లో ఆడిపాడటమే కాకుండా ఓ కీలక పాత్రలోనూ నటించింది. ప్రతి ప్రమోషనల్ ఈవెంట్‌కూ హాజరైంది. సినిమా కోసం ఎంతో కష్టపడ్డ ఆమెకు మరోసారి భంగపాటు ఎదురుకానుందట! ఆమె నటించిన సీన్లు ఓటీటీలో కనిపించవంటూ ప్రచారం జరుగుతోంది. ఊర్వశి నటించిన సన్నివేశాలను నెట్‌ఫ్లిక్స్ నిర్దాక్షిణ్యంగా తొలగిస్తోందని రూమర్లు వ్యాపిస్తున్నాయి. ఈ ప్రచారంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమా కోసం ఎంతో కష్టపడిందని, ప్రతి ప్రమోషన్‌కు హాజరైందని, అలాంటి తనకు ఎందుకింత అన్యాయం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అయితే ఆ ?ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని తెలుస్తోంది. థియేటర్‌లో ఉన్న ఫుటేజ్ మొత్తాన్ని యథాతథంగా ఓటీటీలోనూ విడుదల చేస్తున్నారట. అంటే ఊర్వశితో బాలయ్య నటించిన సన్నివేశాలు, డ్యాన్స్ స్టెప్పులు ఓటీటీలోనూ చూడొచ్చన్నమాట! డాకు మహారాజ్ సినిమా విషయానికి వస్తే.. బాబీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, బాబీ డియోల్ ప్రధాన పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.






## తొలి సినిమానే ప్రయోగం.. యంగ్ డైరెక్టర్ సాహసం!

సాధారణంగా తొలి సినిమా అంటే సేఫ్ జోన్‌లో ఉండేందుకు ట్రెండింగ్ సబ్జెక్ట్‌ను ఎంచుకొని పాత పద్ధతినే ఫాలో అవుతారు నూతన దర్శకులు. కానీ కొద్ది మంది మాత్రమే తొలి సినిమాతోనే ప్రయోగం చేస్తారు. ఆ లిస్ట్‌లోకి యంగ్ డైరెక్టర్ గంగ సప్తశిఖర కూడా వస్తాడు. ఆయన దర్శకత్వం వహించిన తొలి సినిమా 'ది డెవిల్స్ చైర్ జబర్దస్త్ ద్వారా జనాల్లోకి వెళ్లిన అదిరే అభి హీరోగా నటిస్తున్నాడు. ఈ హారర్ సినిమా కోసం అప్డేటెడ్ ఏ ఐ టెక్నాలజీ ఉపయోగించాడట డైరెక్టర్. కాన్సెప్ట్‌తో పాటు మేకింగ్ కూడా డిఫరెంట్‌గా ఉండబోతుందట. గతంలో ఆయన తెరకెక్కించిన షార్ట్ ఫిలిమ్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు పలు అవార్డులను తెచ్చిపెట్టాయి. లిమిటెడ్ బడ్జెట్‌లో డిఫరెంట్ కాన్సెప్ట్ ఓరియెంటెడ్ ఫిలిమ్స్ తియ్యగల సత్తా ఉన్న దర్శకుడిగా గుర్తింపు పొందాడు. 'ది డెవిల్స్ చైర్'ని కూడా అదే తరహాలో డిఫరెంట్‌గా తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది. హీరోగా నటించిన అభి కూడా దర్శకుడి ప్రతిభపై ప్రశంసలు కురిపించాడు.'ది డెవిల్స్ చైర్ అనే టైటిల్ అన్ని భాషలకు యాప్ట్‌గా ఉంటుంది. మనిషికి ఉండే దురాశ మీదే ఈ చిత్రాన్ని తీశాం. మంచి కాన్సెప్ట్‌తో పాటు మంచి సందేశం ఇచ్చేలా దర్శకుడు గంగ సప్తశిఖర ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాడు. ఈ చిత్రం అందరినీ భయపెట్టేలా ఉంటుంది' అని అన్నారు. 'ది డెవిల్స్ చైర్'చూసిన ప్రతీ ఒక్కరినీ హంట్ చేస్తుంది. డెవిల్ మీ ఇంటికి వస్తుంది. మంచి కంటెంట్‌తో ఈ చిత్రం రాబోతోంది. కావాల్సినంత డ్రామా, వినోదం ఉంటుంది' అని దర్శకుడు గంగ సప్త శిఖర అన్నారు. ఫిబ్రవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంతో పాటు %ఔ/ా% అనిర్వేష్ చిత్రానికి కూడా గంగ సప్తశిఖర దర్శకత్వం వహించారు. జబర్దస్త్ రాంప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.

## రెహమాన్ ఫ్లస్సా మైనస్సా



దేశవ్యాప్తంగా సంచలనాత్మక వసూళ్లతో దూసుకుపోతున్న చావా విషయంలో కొంత అసంతృప్తి రేగుతున్న అంశాల్లో ఏఆర్ రెహమాన్ సంగీతం ఒకటి. చాలా ముఖ్యమైన ఎపిసోడ్స్ సరైన రీతిలో ఎలివేట్ అయ్యేలా బిజిఎం ఇవ్వలేకపోయారని మ్యూజిక్ లవర్స్ అభిప్రాయపడుతున్నారు. మెచ్చుకుంటున్న వాళ్ళు లేకపోలేదు కానీ ఆయన స్థాయి ఇందులో లేదన్నది ప్రధానంగా వినిపిస్తున్న కామెంట్. హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ ఉన్న సినిమాలకు రెహమాన్ బెస్ట్ ఏదని చెప్పుకోవాల్సి వస్తే ముందుగా గుర్తొచ్చేది జోధా అక్బర్. పాటలు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ దేనికవే సాటి అనేలా దర్శకుడు అశుతోష్ గోవరికర్ విజన్ ని నిలబెట్టాయి. అంతకు ముందు జుబేదా, కొచ్చాడయన్, మంగళ్ సింగ్, పొన్నియిన్ సెల్వన్, మోహెన్జదారో లాంటి చారిత్రాత్మక సినిమాలకు సంగీతం అందించిన రెహమాన్ దేనికీ అవుట్ స్టాండింగ్ ఆల్బమ్ ఇవ్వలేదనేది ఒక వర్గం వాదన. ది లెజెండ్ అఫ్ భగత్ సింగ్ లాంటి ఒకటి రెండు మాత్రమే కొంత వర్కౌట్ అయ్యాయి. అయినా వింటేజ్ రెహమాన్ మనకు వినిపించి సంవత్సరాలు గడిచిపోతున్న టైంలో చావాకు ఇచ్చింది డీసెంట్ వర్కనే చెప్పాలి. కాకపోతే మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా పాటలు లేకపోవడం కొంత నిజమే అయినా మూడు దశాబ్దాల తర్వాత కూడా లెజెండరీ మ్యుజిషియన్ నుంచి ఇంతకన్నా ఆశించడం కరెక్ట్ కాదు. ఇదంతా పక్కనపెడితే ఏఆర్ రెహమాన్ నెక్స్ చేయబోయే సినిమా రామ్ చరణ్ 16. మూడు సాంగ్స్ రికార్డింగ్ కూడా అయిపోయింది. అసలే టాలీవుడ్ స్ట్రెయిట్ సినిమాలకు హిట్ ఇవ్వలేదనే నింద రెహమాన్ మీద ఎప్పటి నుంచో ఉంది. సూపర్ పోలీస్, గ్యాంగ్ మాస్టర్, నాని, నీ మనసు నాకు తెలుసు, కొమరం పులి, సాహసం శ్వాసగా సాగిపో లాంటివన్నీ సోసోగా ఆడాయి. ఏ మాయ చేశావే మాత్రమే హిట్ అయ్యింది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330